# విషాదం లో



వల్లూరి కృష్ణారావు

హఠాత్తుగా ఎవరో తట్టిలేపినట్టు ఉలిక్కిపడిలేచాను తల్లకిందు చేతిసంచీ చూసుకున్నాను, ఉంది. కాళ్ళ దగ్గరున్న మూట చూసుకున్నాను. యజమాని చూసి చిరునవ్వు నవ్వింది ఆప్యాయంగా నేను, దానివైపు లోపాయిగా చూసి మనస్సులో అనుకున్నాను "నిన్నెవ్వరు పట్టుకెళతారులే. ఉల్లి ఆవకాయవి!" దాంతో నా భావం గ్రహించినట్టు అభిమానంవచ్చి ముడుచుకుంది! రైలుకుదుపు నన్ను తిరిగి జోకొట్టి నిద్రపుచ్చింది.

మళ్ళీ లేచాను. కూట్యాగుపేట దగ్గర ఆగింది రైలు, "కాఫీ తాగొద్దూ!" అనుకున్నాను. "ఛీ! తాగు ఇంకేం!" అన్నది నాలోపలి మనస్సు "సరే అయితే" అనుకొని, క్రింద మొదలైనవితో స్నేహముగా కాలూనుతూ మళ్ళీ ఎందుకైనా మంచిది అని. నాన్న చెప్పాడుగా... "ప్రయాణంలో జాగ్రత్త అవసరం" అని ఒకమాటు రైలోకివచ్చి, చేతిసంచి. హోల్డాలు ఉల్లి జాడీ వగైరా "క్షేమంగా" అన్నట్లు చూసి, ప్రక్కనున్న తాతగారితో, నమ్రతగా, "అయ్యా!...కాఫీకి వెడుతున్నాను, నాసామాను మీ నెత్తిమీదున్నది. నేను తిరిగి వచ్చేదాకా.. వాటి బాధ్యతమీది సుమీ" అంటూ. ఆయన నవ్వు సమాధానంగా పుచ్చుకొని వెళ్ళాను

మొహం తోల్చుకుని, కాఫీకి, ఎదురు జబ్బల క్రిందనుంచో తలవంచి పైకి లేవ దిగాను. మునిగి తేలి ఈదినట్టు కాంటీన్ దగ్గర కాఫీ తీసుకోవడం బ్రహ్మప్రళయం అయ్యింది. తీరా కాఫీ నోట్లో పోద్దును గదా! అది ఏమాదిరి ద్రవపదార్థమై ఉంటుందో! అనే సందేహంలో పడుతుండగా "ఊ, ఊ" అని "అన్ని తగ్గాక" అన్నట్లు రైలుకూత హెచ్చరిక చేసింది.

ఒక అంగలో రైల్లో పడ్డాను "నీ సామాను నీకప్పగిస్తున్నాను" అన్నట్లు చెప్పి తాతగారు కళ్ళతో, కృతజ్ఞతాభావంతో చూసి నాకళ్ళు జవాబు చెప్పాయి. "దానికేముందిలే, భాగ్యం" అన్నట్టనిని వ్యక్తీకరించాయి కళ్ళతో తాతగారు.

ఎవళ్ళ సామానులు వాళ్ళు సర్దుకోవడం మొదలుపెట్టగా ప్రతీవారూ. స్టేషను ఒక దానితర్వాత ఒకటి వెనక్కు వెళుతున్నాయి.

"ఇక దిగిపోతున్నాను... ఇక వస్తోంది. ఎంతో ఇంక ... అదుగో అప్పుడే తండియార్ పేట ... ఇంకెంత ..." అంటున్నాయి నిద్రమొహాలు!

"అక్కట్టు జాగ్రత్త అబ్బీ! వచ్చేది మద్రాస్ భద్రం" అన్నారు తాతగారు వాళ్ళ అబ్బాయి నుద్దేశించి. లాగులోకి చొక్కాను సరిగా దోపుకుంటూ "నీకెంతో చాదస్తం" అన్నాడు. ఆయన కొడుకులా ఉంది ఆ ఎత్తుపిల్ల అబ్బాయి పింగాణం మూసి. ఒక్కమాటి విరుపు విరిచింది. అతగాడికి అదిగాపు తిక్క పెట్టింది. తండి గలగలనవ్వు వినపడలేదు అబ్బాయికి తరిక్కుల్లో!

# విషాదంలో వినోదం

టిక్కట్లనగానే రైలులో ఉన్న అంతమందీ, టిక్కట్లపై దాడిసలిపారు. ఒకడు జేబులో చేయిపెట్టాడు. ఒక్కమాటు పరీక్ష తప్పినట్లు మొహం పెట్టాడు. మళ్ళీ నిదానించాడు. తల పైకెత్తాడు. ఆలోచించి కళ్ళు మూశాడు. నిదానించి. ప్యాంటు యొక్క ఎడమజేబులో చేయి పెట్టాడు. అతని ఆదుర్దా, అతను పైకిచాపిన నాలిక చాటింది. గభాలున, ఎగిరిపోతున్న పిట్టను వేటకాడు పట్టుకుంటున్నట్లు. కట్టిపారేదోమను చరిచినట్లు, కుడిజేబును అదిమాడు.







పిల్లలు అందరూ సరదాగా చదివి దాచుకో వలసిన పుస్తకం. కాపీలుసిద్ధంగా ఉన్నాయి. పదేళ్లయినా పంటాయో పండవో, పట్ట పగ్గాలు లేని

డుంబు

బుజ్జాయి చిత్రించిన 120 హాస్యచిత్రాలతో మంచి కాగితంమీద త్రివర్ణముఖచిత్రంతో వెలువడింది.

వెల 75 న. పై. ఏజెన్సీ కమిషన్ 25% మిన హాయించుకుని సొమ్ము మనిఆర్డరు ద్వారా పంపాలి.

బుజ్జాయి పబ్లికేషన్స్,
21/1, బషీర్ బాగ్ రోడ్, హిమాయత్ నగర్
హైదరాబాద్.


"విజయం! విజయం!!" అన్న కేకలు నిశ్శబ్దంగా అతని మొహంలో మెరిశాయి. "ఇక్కడున్నావు కదూ వెధవ్వి!" అని లాలనగా ముద్దాడినట్లు టిక్కట్లను పైకితీసి చూసుకున్నాడు. ఒక నిముషం దానివంకే తేరిపారి చూసి, చూసి,...

"అబ్బా! మద్రాస్ 314 మైళ్ళు" అన్నాడు అతగాడు.

నవ్వుకున్నాను. ఎంత కంగారు! వెధవ టిక్కట్టు ముక్క! ఇంకో నడివయస్కుడు, భార్య నుద్దేశించి..."ఏం ఉందా?" అన్నాడు. చిన్న పెట్టె తీసింది. చూస్తోంది. ఆమె పమిట పెట్టెలోని సామానులమీదపడి అంతా ఆవరించింది. చేయి లోపలికి పోనిచ్చింది. గుడ్డముక్కల్ని పెళ్ళపెళ్ళగా పైకి వత్తిగిస్తున్నది. ఇంతలో...

"ఉండదు. అక్కడెందుకుంటుందీ!" అని అంటున్నాడు భర్త.

"మీ గొడవతో ఛస్తున్నాం" ఓమాటు ఖుస్సున అయనవంక చూసింది విసుగ్గా.

"అవును. గొడవ వాది. మద్రాస్, మద్రాస్ అని నేనే అఘోరిస్త." అని దివ్యాస్త్రంలో ఒక అస్త్రాన్ని సంధించాడు.

"అబ్బ! అబ్బ! నేనే అఘోరిస్త. ఊరుకోండి మీకు పుణ్యం ఉంటుంది." అని రాజీపడజొచ్చింది.

"వెధవ మతిమరుపు మనుష్యులు!" అని స్వకీయం చెప్పుకున్నాడు. ఆ అవసరంలో, అతను, తన మతిమరపురాలైన భార్యతో అవస్థ ఇంతా అంతా కాదనే భావన ధ్వనించాడు.

ఆమె సహనంగా, స్థైర్యంగానే, పెట్టెలోని వస్తువలన్ని 'కదలించుకు' నివేదన చేసింది.

"అక్కడెందుకుంటుంది?" అని ప్రశ్నించాడు. "ఎక్కడో పారేసుంటావ్!" అని నిర్ధారణ చేసాడు. "నీతో ప్రయాణమేమిటి పాడు!" అని ఇంకోవైపు తిరిగి కూర్చొని విసుగును ప్రదర్శించాడు. "వెర్రిగాడ!" అని నిస్సహాయతను వెళ్ళగక్కాడు.

"ఏంగాడ! గాడ!! వెధవ రామసర్మణ అయిపోయిం-!" అన్న దామె అభిమానం, పౌరుషం పొడుచుకువచ్చి.

తాతగారు గట్టిగా నవ్వారు. రైల్లోని మిగతా జనంకూడా సహకరించారు. కాని వారు బొత్తిగా, ఏ ఆంగ్ల సినిమాయో చూస్తున్న తెలుగువారులా ఉన్నారు. తాతగారు మందలించారు. "ఎక్కడపెట్టారో చూసుకోకుండా మీలో మీరు కీచులాడుకుంటూ రెండుకూ, పోయినట్లేనూ!" అని.


కాలేజిలో చదివే ఇద్దరి విద్యార్థుల తండ్రులు —

"మా అబ్బాయి జాబు వచ్చిందంటే నాకు డిక్షనరి పట్టుకోవలసి వస్తుంది."

"మీదిమేలే! మా అబ్బాయి జాబు వస్తే, నాకు చక్కగా బ్యాంకుకు పోవలసివస్తుంది."

పంకజ్ హైదరాబాద్.


"ఇంకా అనుమానమేమిటండీ వాళ్ళకో! ఇరువై ఏళ్ళనుంచి చూస్తున్నాను. షష్ఠి తీర్థంలో వాపిగాణ్ణి వదిలి చక్కాపోయింది తుళ్ళుతుంటూ.

ఎలాగయితేనేం అన్నయ్య దొరికాడని చూస్తానుగా అన్నయ్య ఏం వెలగబెడ్డాడో" అంటూ బావమరిది ఉదాత్తతకు సవాలు పలికాడు.

"తాతగారయినా! అల్లుడు తీవికి లోపం లేదు."

"సర్లే. వెతుక. ఇప్పుడు మీఅన్నయ్యకు ఫోనుచేసి మమ్మల్ని వదిలించమని కోరాలి ముందు,"

ఇంకా, ఏదో సర్ది సర్ది, తర్వాత గభుక్కున జ్ఞాపకానికివచ్చి, "ఆమె కొట్టినట్లు" ఏమండీ సడదవోలులో ఉండగా పెద్ద పెట్టె తెరచి: అందులో, పెట్టారు కదా!" అన్నది.

ఆయనకు జ్ఞాపకానికి వచ్చింది. నిజమే పెద్దపెట్టె చూశాడు. పైన ఉన్నది. ఆయన దానివంక చూశాడు. ఆయన బహు పొట్టి. తాళం చెవి ఏమో, యజ్ఞోపవీతాన్ని ఉండదాయే. ఆయనకు పెట్టె అందదు. పెట్టెను ప్రయాసపడి అందుకున్నా, తాళం చెవి, విలులేని అసందర్భస్థితిలో ఉన్నది. దాని వంక నిరాశగా చూశాడు. చూసి. కసిగా, చేసేదిలేక..."క్రిందపెట్రా తల్లీ మొగడా, అంటే, అక్కడ పెట్టాడు. రైల్వే కూలీలు అంతే. చెప్పినమాట వినరు" అని తిట్టిపోసారు.

"చిన్నపెట్లో పెట్టండి అంటేవిన్నారా" అని దెప్పింది భార్య.


"సర్లే. స్టేషనులో చూసుకుందాం." అన్నాడు.

నాకు చూడగా తమాషాగా ఉన్నది. విషయం. అందుకనే అన్నాను ఆయనతో.


"అయ్యా! తమకు తెలియదులా ఉన్నది మద్రాసు సంగతి. మనకంటె ఒకటిన్నర ఫర్లాంగులు ముందర పెటి ఉంటుంది. ఒకటిన్నరఫర్లాంగులు వెనక హాల్టాలు ఉంటుంది. చూసుకోవలసినదీ, సరి చేసుకోవలసినది

"...డే చేసుకోవడం నయం." అన్నాను.
ఆయన నావంక చూస్తూ "మరి పెట్టె పెట్టే స్థానం ఎలా కనపడుతూంటే, అమ్మ వారం పెట్టె కొన్నదావిడ!"
"అవును. అన్నింటికీ నేనే వుంటా. బుల్లి పెట్టె లక్ష్మీ పెట్టుకొని ప్రయాణం చేద్దాం" అని ప్రతి జవాబు ఇచ్చింది.
తాతగారు..."నువ్వూ, అబ్బాయి కలిసి దింపండ్రా" అన్నారు నన్ను ఉద్దేశించి ఆయన కొడుకుతో!
సరే...ఆ అబ్బాయీ, నేనూ, బయలు దేరాం. ఆ ఉద్యోగంలో మేము పాల్గొనడం చిన్న ఊరికి చిట్టి నాయకుల్లా మొహాలు పెట్టాం ఇద్దరమూను.
ఇద్దరం, అవతల కొనులోకి వెళ్ళి పైన చూశాం. ఒకడు వచ్చిన లేగ దూడలా పెట్టె మీద పడుకున్నాడు. నిద్ర సుఖమెరగదని సామెత అక్షరాల నిజమని పించాడు ఆ నిద్రమనిషి!
"బాబూగారూ!" అన్నాను నేను. ఇంకా నయం, "ఏమిటనవా! ఊగొప్పి" అనలేదు. పలుకూ లేదు. ఉలుకూ లేదు.
"ఇదుగో అబ్బాయి!" అన్నాడు నా సహాయోధుడు.
'మరి. నీ పిచ్చి! అన్నట్లు చూశాను ఆయనవంక.
అతనువచ్చి, ఆ నిద్రశీలిని తట్టిలేపాడు. ఘీంకారం చేశాడు ఒకసారి కాళ్ళూ చేతులూ ఆడించాడు "సజీవుడు. సజీవుడు!!" అన్నాను చిన్నగా.
పదిమంది నవ్వుకున్నారు. ఆ కాళ్ళనీ, వక్రతాల్నీ చూస్తున్నట్టు, పెట్టె యజమాని, పెట్టెను, పెట్టెవాళ్ళ వాయిని చూడ సాగాడు!
'అయ్యా! తమరలా ఘీంకరిస్తే కుదరదు. పెట్టె అవసరంగా ఉంది, తమను లేపవ ల్సి వచ్చింది." అని ఏదో చెప్పబోతున్నాను. ఇంతలో అతి కర్కశంగా...
'ఆడాళ్ళ పెట్లో ఉండె నా టిక్కెట్ ఫో!" అని కసిరికొట్టాడు.
"నీ నిద్ర తగలబడ!" అని తిట్టిపోశారు తాతగారు.
కొంచెం మోతాదు హెచ్చిస్తేనే గాని వ్యాధి కుదిరేలా లేదని, కొంచెం మోతాదు పెంచాను తిట్టడంలో.
ఓమాటు, అతడు. లేచి కూర్చొని, పెట్టెవంక చూచాడు. అతని కళ్ళు నిద్ర తీరనితనంతో ఎర్రగా ఉన్నాయి. 'ఇది పెళ్లివారిదా!' అన్నాడు. పెట్టె అంతా ఘొల్లుమన్నది. అర్వాత అతను నెమ్మది మీద కోలుకున్నాడు. పెట్టెను క్రిందకు దింపడంలో అతనుకూడా సాయపడ్డాడు.
ఆ పాటాయన. చొక్కాలోంచి, బనీను లోంచి, యజ్ఞోపవీతాన్ని లాగాడు. దీన్ని అంటిపెట్టుకొని ఉన్న తెల్లటి తాళంచెవి


ఆటలాడే వారికి...



గ్లూకోవిటా
అధిక శక్తి నిచ్చును




* గ్లూకోవిటా
స్త్రీలకు, పిల్లలకు కూడా!
మీరు పనిలోనైనా ఆటయందైనా అతి చురుకుదనంగా మున్నప్పుడు మీ శరీరానికి కావలసియున్నట్టి నెత్తురు చక్కెరలను అది సమ కూర్చును. రోజూ భుజించే ఆహార మునకు దివ్యమైన అనుబంధము. మీరు బాగా ఆరోగ్యంగావుండాలంటే ప్రతిరోజూ గ్లూకోవిటా సేవించండి.

గ్లూకోవిటాను, టీ, కాఫీ, పాలు, చల్లని పానీయ ములలో వేసి సేవించండి. ఒక కప్పు లేక గ్లాసు కు ఒకటి నుంచి మూడు టీ చెంచాలవరకు వేసి కలపండి. సులభంగా కరగిపోవును.

గ్లూకోవిటా
అధికశక్తి కోసం



కార్న్ ప్రాడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,
భారత దేశమునకు ఏజెంట్లు : ప్యారి అండ్ కొ., లిమిటెడ్.

అందరికి
ఒక్కటే....





కాస్మికా
టాల్కమ్ పౌడరు

కుటుంబానికంతకూ మంచిదైన కాస్మికా టాల్కమ్ పౌడరునే యిక మీరు ఎల్లప్పుడూ వాడండి. అతి కోమలమైన చర్మానికికూడా ఎంతో ప్రియమైనది 'కాస్మికా' వర్చస్సును ప్రకాశవంతంగాచేస్తుంది. అంతేకాక ఉదయకాలపు స్వచ్ఛతను సాయంకాలంవరకు అలాగే ఉంచుతుంది.
కాస్మికా-చర్మసౌందర్యానికి ఒక కానుక

3 సైజులలో
లభించును.
పెద్దది
చిన్నది
అనేక వాసనలలో
డోమ్ వైట్ &
పింక్

కాస్మికా కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-1.
ఆంధ్ర రాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు: M/s. స్వతంత్ర ఏజెన్సీస్, విజయవాడ-2.




SEENU & CO., 28, THANDAVARAYA GRAMANI STREET, MADRAS 21. GRAMS "ORCAS" (ESTD 1946) PHONE 55357
(ADVT. PERMITTED UNDER G O MS NO 1121 HEALTH)

## విషాదంలో వినోదం

బయటపడింది. గొంతుకూర్చొని, తాళం తీసి పెట్టె పైకి తెరచి చూసాడు... "యురేకా!" అన్నట్లు మొహం పెట్టాడు పాట్లాయన!

సెంట్రల్ స్టేషనులో దిగి, కాఫీ మరోమాటు పోసుకొని, ఆటోరిక్షాలో బెడింగ్ పెట్టుకు దూరాను. పిచికగూడులో దూరినట్టుంది. నియాన్ మైనూర్ కేఫ్ బావుంటుందట! చూడాలి. చూస్తానుగా అనుకున్నాను.

గది బాగానే ఉన్నది. పెంద్రాళే, నీళ్ళు పోసుకొని, భోంచేసి, శుభ్రంగా రాత్రిదాకా పడుకోవాలి. ఈ దెబ్బతో నిద్రమత్తు వదలాలి. తెల్లారితే 'ఇంటర్వ్యూ'కు 'నీట్'గా తయారవ్వాలి.

బెడ్డింగ్ పరచాను. గొంతుకూర్చొని, హుషారైన హిందీపాట పాడుతూ తువ్వాలు కోసం చూద్దును గదా!...

ఒకమాటు నాతల తిరిగిపోయింది!

ఒక అరలో సిల్కు చీరల దొంతు!

మరొక అరలో...చంటెమ్రాడి గు[illegible] ముక్కలు!!

"అమ్మో!" అని కేక పెట్టాను.

నా బెస్టెంచులోనే పెట్టాను. రెండు వందలకు పైగావున్న పర్సు! కట్టుకుడ్డతప్ప పైగా ఒక గుడ్డముక్క కూడా లేదే! ఈ హోల్డాలులోవున్న గుడ్డముక్కలు ఒక్కటి పనికి రావే నాకు. లేచి, హోటల్ యజమానిని కలుసుకొని...

"రైల్లో నా హోల్డాలు పోగొట్టుకున్నాను" అన్నాడు.

"ఎపెటూ!" అని ఆదుర్దా కనబర్చాడు పరమశివయ్యర్. పరమశివయ్యర్ అతని పేరు అని తర్వాత తెలిసింది. అతడు తెలుగును బాగా అర్థం చేసుకోవడమే కాక, బాగా మాట్లాడగలడు కూడా! దాని ప్రాముఖ్యతను కూడా తెలియచేశాడు అయ్యర్. వ్యాపారికి, అందులోనూ, మద్రాస్ వ్యాపారికి ఇది అంటే తెలుగు ముఖ్యం అన్నాడు. తెలుగు భాష, వినడానికి, మాట్లాడడానికి కూడా, తంబాకు నమిలిమింగినంత కమ్మగా ఉంటుందట!

పరమశివయ్యర్‌తో చెప్పాను "హోల్డాలు మరొకటి తెచ్చుకున్నాను పొరపాటున!" సదరు అయ్యరు నాతో పైకి వచ్చాడు. దానితో, అయ్యరంటే నాకు మంచి అభిప్రాయం కలిగింది. అతడంత ఆదరంగా నాతో రావడమే అతని మంచితనానికి నిదర్శనంగా భావించాను. పరమశివయ్యర్, విప్పి పరచివున్న హోల్డాలును చూచి, అతడు బీభత్సంగా, ఉత్సాహంగా, దుముకుతూ

సాగిపోయే వెలయేరును జ్ఞప్తికి తెచ్చాడు నవ్వుతూ!

నవ్వు ఆపి "సరి సరి. ఇప్పుడు చేయవలసిన మొదటిపని, రైల్వేపోలీసువారికి తెలియచేయండి" అన్నాడు.

"సరే. అంతే" అంటూ అతనితో క్రిందకు దిగివచ్చేసాను. పరమశివయ్యార్, ఎదురుగా యూనిఫారంలో వస్తున్న ఒక పోలీసు అధికారికి అభివాదంచేసి నా విషయాన్ని వివరించాడు తమిళంలో. వివరణ నవ్వుతూనే జరిగింది. అతడుకూడా..."చంటివాడి గుడ్డముక్కలు" అనడంతో లేచ నవ్వకుండా వుండలేక పోయాడు.

ఆ అధికారి "మీరు ఇప్పుడు చేయబోయే పని శుష్కదండగ. కారణ మేమంటే, మీ బెడ్డింగ్ దొరక్కపోవడమే గాక. మీరు వచ్చిన బెడ్డింగ్ పోగొట్టుకుంటారు" అని తమిళంలో చెప్పాడు. అతని హావభావాల వల్ల విషయం అర్థం అయినా, పరమశివయ్యార్ తెలిగించి చెప్పాడు.

పరమశివయ్యార్ తో అన్నాను: "అందులో పనికివచ్చే ఒక గుడ్డముక్క కూడా లేదు. నేను ఇప్పుడు వంటిమీదున్న జతతో వున్నాను. తెల్లారితే ఇంటర్వ్యూ. ఇంటి దగ్గరనుంచి డబ్బు తెప్పించి ఇవ్వగలను... అంతదాకా...?"

'అర్థమయ్యింది. మద్రాసులో అడుగు పెట్టే ప్రతివస్తువూ అనుమానించదగ్గది. అనుమానించడమే మంచిది అనే సామెత మద్రాసులో ముఖ్యంగా పాటించాలి."

"నేను అలాంటివాడిని కాదు, బి. ఏ., పాస్యయ్యాను. ఉద్యోగంకోసంవచ్చాను."

"విషయం చెప్పాను సామీ! మీరు అలా చేస్తారని కాదు. మీరు వచ్చిన బెడ్డింగు నా దగ్గర వుదువబెటండి. పాతిక రూపాయలు తీసుకోండి మనిఆర్డరు రాగానే యిచ్చేయండి. రూపాయకు రోజుకు అణా మామూలు!"

అతని కర్కశాన్ని గురించి ఆలోచించే స్థితిలో లేను. అతడు అలా నన్ను ఆదుకోవడమే పదివేలుగా భావించాను. పరమశివయ్యార్ ఇచ్చిన పాతికా పుచ్చుకొని, ఒక జత బట్టలు కొనుక్కున్నాను. నాన్నకు అర్జంటు టెలిగ్రాం ఇచ్చాను. "పర్సు పోయింది—డబ్బు పంపు" అని.

నా ఈ ఉద్యోగ ప్రయత్నంలో కేలూతనిచ్చే సామిని దర్శించాను. ఉల్లి ఆవకాయతో ఉల్లి ఆనకాయ జాడీ చూసి, ఆయన మొహం చెరువంత అయ్యింది, ఆయన ఆవకాయ ప్రాశస్త్యాన్ని, అందులోనూ, ఉల్లితో మిళాయిచేయబడినదాన్ని ఘంటసేపు గురించి "హుమ్! కాక్! ఫో" అనేశాడు ఇరతలపడ్డాను.

ఇంటర్వ్యూ అయ్యింది. అదో పెద్ద తతంగం నన్ను వేసిన మొదటి ప్రశ్న నన్ను తల్లక్రిందులుచేసింది. నన్ను మరో ప్రపంచంలోకి లాక్కుపోయింది. నేనుఎవరు? నువ్వుఎవరు? ఈసృష్టి అంతా ఏమిటి? అని వేదాంత ఓరవడిని తలంచబోయాను. ఆ చిత్రాతి చిత్రమైన ప్రశ్న ఏమంటే.

"నువ్వు ఎక్కి వచ్చిన మేడ మెట్లెన్ని?"

ఇలాంటి ప్రశ్నల జవాబులలోనుంచి అభ్యర్థుల తెలివిని పరీక్షిస్తారు అతితెలివితో!

మనిఆర్డరు అందింది, పరమశివయ్యార్ కు డబ్బు చెల్లించి, బెడ్డింగ్ ను పుచ్చుకున్నాను. దాన్ని చూస్తున్న కొలదీ, నాలో అభిమానం ఎక్కువకాసాగింది.

మద్రాస్ అంతా చూసి "ఇదా మద్రాస్!" అనుకొని సాయంకాలం బండికి తిరుగు మొహం పట్టాను.

ఇంటికివచ్చాను. నన్ను ఇంటర్వ్యూగొడవ ఎవ్వరూ అడగలేదు. "పర్సు అక్కడెందుకు పెట్టుకున్నావ్!" అన్నాడు అన్నయ్య. "బెడ్డింగ్ అంత ఎల్లా ఊడిపోయిందీ?" అన్నారు నాన్న. "ఉల్లి జాడీఅయినా ఆయనకిచ్చావా? "అదీ మర్చిపోయావా?" అన్నది అమ్మ. అది మర్చిపోయావా? అని అమ్మ అనడం 'వెధవసన్యాసీ' అని సంబోధించినట్లుంది.

నా తెలివితక్కువతనానికి అందరూ నవ్వారు, ఆక్షేపించారు. కోప్పడ్డారు. జాలి పడ్డారు. కొందరంతేనంటూ సమాధాన పరచుకొన్నారు. మరి కొంతమంది లౌకికజ్ఞానం చదువుతోపాటు చాలా అవసరం అని స్మరించారు. ఇకముందు జాగ్రత్త అవసరం అని హెచ్చరిక చేసారు.

నా హెల్లాలుకు ప్రత్యామ్నాయంగా వచ్చిన హెల్లాలును చూసి ఓదన నవ్విన నవ్వు మరీ విపరీతంగా ఉంది!

'తమ్ముడులారు ఇదిగో" అన్నాడు. చిన్నతమ్ముడి లాగు లాంటిది లాగుచూప!

ఇక వోత, వీధిలో ఇదే గొడవ ప్రశ్నల వర్షం – ఆ వర్షాన్ని నేను తప్పించుకోలేక చచ్చిపోను కదా ఖర్మ! అని కూడా అనిపించిన మాటలో అతిశయోక్తి ఏమీ లేదు—

"ఏమోయి! పర్సు పోగొట్టుకున్నావుట?" అని ఎగాదిగా చూసాడు ఒకడు.

"ఎక్కడపోయింది?" అని నుప్పిరిఎముసి ప్రశ్నించాడు మరొకడు.

"మద్రాస్ సెంట్రల్ లో చూచుకున్నావా?" అని బుజ్జగించాడు ఇంకో ఆసామీ.

"పర్సు అక్కడెందుకు పెట్టుకున్నావు? అమాయకుడివి!"

"పర్సులో ఎంతుందేమిటి?"

"ఎన్ని జతలూ బట్టలు?"

"బెడ్డింగుమీదే పడుకున్నానంటున్నావ! మరి ఎలాపోయిందోయి?"

"నీకొచ్చిన బెడ్డింగ్ ఎవరిది?" (వచ్చు ప్రశ్న! ఎవరిదో తెలుస్తే ఈ అఘాయిత్యం ఎందుకు?)

"అందులో ఏమున్నాయి?"

"మగాడిదికాదేమిటి?"

"ఆవిడమాత్రం ఎలా మర్చిపోయింది?"

"ఆవిడా నీలాంటిదేలా ఉన్నది చూడగా!"

"మరి అక్కడెలా ఉన్నావ్?"

"ఇంటర్వ్యూ కెలా వెళ్ళావ్?"


ఈ వివరాలు చెప్పలేక చెప్పలేక ప్రాణం విసిగిపోయింది. ఉపయోగం లేని చచ్చు ప్రశ్నలు. కాని రామనాథం చెప్పిన సూచన బాగున్నది. అతను పత్రికలో ప్రకటించమన్నాడు. అప్పుడు, ఆమె (అంటేఇప్పుడు నాదగ్గరున్న బెడ్డింగు ఆసామీ గారు!) "ఇదుగో మీ బెడ్డింగు నాదగ్గరున్నది. నా బెడ్డింగ్ మీ దగ్గరున్నదన్నారు కదూ!" అంటూ రాస్తుందట. అప్పుడు స్నేహాలతలో సఖ్యులం కావచ్చునన్నాడు.

రామనాథం చెప్పిన సూచనను అమలులో పెట్టాను. పత్రికలో పడింది ప్రకటన. "బెడ్డింగ్ తారుమారు" అంటూ! రోజులు వెళ్ళాయి. వారాలు గడిచాయి. నెలలు తిరి

(64 వ పేజి చూడండి)

పండిత డి గోపాలాచార్యులవారి

జీవామృతం




ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు-17

A PRACTICAL GUIDE TO ANDHRA PRADESH T. A. Rules By K. Ramanaswamy. Senior S. A. S. Accountant and Training superintendent, Office of the Accountant General, A. P. Madras-2 Copies from 15 SingaramudaliSt Madras-17 Price Rs-3 : : Postage extra.

# ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 19



**అడ్డం:**

1. ప్రేమలో సంగీత విశేషము.
2. తీరంలో ఇసుమంతకన్నా ఎక్కువ గానే ఉంటుంది.
4. వ్యర్థమైన కోరిక!
6. మహాభారతంతో కలిసి ఇవి అయిదు.
7. యజ్ఞంలో ఒకవిధమైన పూజ.
8. యాదవుల అమరికలో గౌరవం.
9. 6 అడ్డంలోని ఒక గ్రంథంలో ప్రసిద్ధికెక్కిన ఇల్లు.
10. కోతులలో చిక్కుపడితే మంచానికి పనికి వస్తుంది.
11. రాత్రులు కాని విరోధాలు.
12. పారికలగా పులకం.
14. మాట!
15. మూడైనా ఒకటైనా పెట్టి పిలవచ్చు!

**నిలువు:**

1. పిడికిలిముందు రానే ఒకపిడి వస్తుంది.
3. కత్తికన్నా పదును ఎక్కువ అవచ్చేమో!
5. అన్నా తమ్ములిద్దరూ.
6. అన్నాన్ని సున్నంగా మార్చాడవ ప్రతీతి.
11. కోరుకుంటుంది.
13. మీకూ మీ తాతగారికీ మధ్య నున్న భేదం!

## 18-వ నుడికట్టుకు జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1కుం | త | ల | ము | ■ | 2గ | డి | యా | 3రం |
| కు | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ప |
| 4మ | త | ల | 5బు | ■ | 6శై | వా | ల | ము |
| ■ | ■ | ■ | ర | ■ | ల | ■ | ■ | ■ |
| 7స | త్యం | వ | ద | ■ | 8జ | న | ము | 9ఘ |
| ప్ర | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | న |
| 10మి | ను | వా | 11క | ■ | 12మో | ద | క | ము |
| ■ | ■ | ■ | 13రి | 14వా | జు | ■ | ■ | ■ |
| ■ | ■ | ■ | ■ | సి | ■ | ■ | ■ | ■ |

## సంపాదంలో వినోదం

(13-వ పేజీ తరువాయి)

గాయి. ఆమాకీ దొరక లేదు గాని. తిరిగి మరో ప్రశ్న వరంపరకు తట్టుకోవలసి వచ్చింది!

'ఏంకీ పత్రిక్కిచ్చావుట?"

"ఏమయ్యింది?"

"పత్రికవారు ఏమయినా సమాధాన మిచ్చారా?"

"నీబాదసం చెప్పితే విన్నావా?"

"పట్టుకుపోయినవాడు...ఇదుగో అక్కి అని ఇనాటయ్యా?"

"పోలీసు రిపోర్టయినా ఇచ్చావు కాదు!"

"ఇప్పుడేంచేస్తావ్?"

"హానీ! ఓటని చేసావేమిటి? ఖరీదయిన వస్త్రాలు అందులో ఉన్నాయని, అవి ఇచ్చిన వాలును. పెద్ద బహుమతి అనీను. మానుకో వంలోపడాడు దొంగ. ఎలా ఉంది.

బెడ్డింగ్ పోయి నెలలు నెలలు గడిచినా, పోయిన బెడ్డింగ్ గొడవతగ్గలేదు. ప్రశ్నలతో గ్రామంలోని ప్రజ అంతా నన్ను పీకేసున్నారు. ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక చిక్కు పగమయ్యాను!

వేణుగోపాలం దగ్గరకు పరిగెత్తాను. వెళ్ళి ...'మాడు, స్నేహితుడా! బెడ్డింగ్ పోయి నందుకు కాదు గాని, ఈ యక్షప్రశ్నలకు సమాధానమియ్యలేకుండా ఉన్నాను. దీనికి తరుణోపాయం చెప్పూ!" అన్నాను.

అతను ఆలోచించాడు. మాతి బాగా ముందుకు పెట్టాడు. వెనక్కి వార్లబడ్డాడు. కుర్చీప్రక్కనున్న మంచినీళ్ళతాగాడు. ఇంటికప్పు కేసి మొహం నిల్పాడు. కళ్ళు మూశాడు. తెరిచాడు, కన్ను మూశాడు. మళ్లీ సమాధిలోకివెళ్లాడు. స్వామి తిరిగివచ్చి మనలోపడి అన్నాడు....

"దీనికి ఒకేఒక మార్గమున్నది..."

నేను ముందుకువంగికూర్చున్నాను. మహా ప్రసాదం అన్నట్లు వినసాగాను. "...తిరిగి పత్రికలో ప్రకటించు పోయిన బెడ్డింగ్ దొరికిందని. కృతజ్ఞత అనీను..."

ఆలోచించాను. వేణుగోపాల్ తెలివైన ఆలోచనచేశాడు. నాలుగురోజులుపోయాక ప్రకటన ఇవ్వామపడింది. "పోయిన బెడ్డింగ్ దొరికింది. వెంకయ్యగారికి కృతజ్ఞత పత్రికాముఖంగా తెల్పుకుంటున్నాను." అంటూ పత్రికలో పడ్డాయి. ఇంకా స్వేచ్ఛగా గాలి పీల్చుకోవచ్చు అనుకున్నాను. ఇందులో నా మిత్రుడు పూర్తిగా పొరపడ్డాడు. కారణమేమంటే.

వీధిలో కాలుపెట్టాను. "ఏందోయ్! బెడ్డింగ్ దొరికిందట?" మళ్ళీ ప్రశ్న!

"ఎప్పుడు?"

"ఎక్కడ?"

"మాట చెప్పావు కాదేం?"

"ఎలాగయినా గటసామ్యం. చెప్పే!"

"అన్నీ ఉన్నాయా?"

"ఎవరికి దొరికింది?"

"వెంకయ్యగా రేమయినా కోరారా?"

"ఆయనకోరక పోతేమాత్రం? నువ్వు..."

"మరి ఆ ఆపబెడ్డింగ్ ..."

"అయితే కథాయితే నన్నమాట?"

ఈ ప్రశ్నలకు జవాబులు దొరకలేదు. మునుపటికంటె ఎక్కువ ప్రశ్నలకు తలవొగ్గవలసివచ్చింది. ఈ ప్రశ్నలనుంచి తప్పించుకోవాలంటే పారిపోవడమే మంచిది అనిపించింది. మళ్ళీ తిరిగి అంటూవస్తే...

"ఎక్కడకెళ్లావ్?"

"ఎందుకెళ్లావ్?"

"ఎలావెళ్లావ్?"

"వెళ్లి ఏంచేసావ్?"

బాబోయ్! ప్రశ్నలు!! ఇదీ లాభంలేదను కున్నాను. దీనికి ఒకే మార్గమున్నది. దాని కంటె తరుణోపాయంలేదు. చచ్చిపోవడమే! నెమ్మది తెలివిగల మిత్రుణ్ణి "సులభంగా చచ్చిపోవడానికి మందేమిటి?" అన్నాను.

కారణమడిగాడు, చెప్పుతున్నాను. మళ్లీ ప్రశ్నలు మొదలు! ఉక్కిరిబిక్కిరి అయ్యేకొద్దీ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. నాకు వళ్లుమండింది. సహించలేక పోయాను. ఉద్రేకం పట్టలేక, వాణ్ణిసాచిలెంపకాయ కొట్టను, "మళ్లీప్రశ్నలు" అంటూ! వాడు సమాధానపరచుకోని నవ్వుతూ "దీనికి ఇదే మందు" అన్నాడు బుగ్గతడుముకుంటూ!

తర్వాత నన్ను అదోలా చూస్తారు. ఆ చూపులు, నాలో స్థిరత్వము. నిమితిమూ ఉన్నదా? తప్పేనదా? అని తెలుసుకోడానికి గాను చూచిన చూపులులా ఉంటాయి! నాకు నవ్వువచ్చి నవ్వుతాను. ఆ నవ్వుఅర్థం లేని పిచ్చినవ్వు క్రింద జమకడతారు ఊరి జనం!

★

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd,. by S. Radha Krishna at
The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad